క్లుప్తంగా

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


కార్డులు అందచేస్తున్న చైర్మన్ ఎస్కే అబ్దుల్

కనిగిరి రూరల్: కేంద్ర ప్రభుత్వ బహుళ పథకాల ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక గార్లపేట బస్టాండ్‌లో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు దేవరాజ్, లింకన్, పులి శ్రీను, బీజేపీ నాయకులు నరాల శ్రీనివాసులరెడ్డి, మెప్మా టీఎంసీ రఘు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. తొలుత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందచేశారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

పొన్నలూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఖాళీ స్థలంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు టాలెంట్ టెస్టు

కనిగిరి రూరల్: స్థానిక కేటీఆర్ టెక్నో స్కూల్ లో ఆదివారం శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు ఈనెల 28న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ప్రతిభా పరీక్షలు జరుగుతాయన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.12వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ. 7వేలు, ఐదో బహుమతి రూ.5వేలు అందచేస్తామన్నారు. ప్రతిభా పరీక్షల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పెన్ను, ప్యాడ్, బ్యాగ్ అందజేస్తామని, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామని శ్యామల కాశిరెడ్డి వివరించారు.

శాట్ ఒలింపియాడ్ టంగుటూరు విద్యార్థుల సత్తా


శాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో టాపరుగా నిలిచిన విద్యార్థినులు దండా వేణుశ్రీ, మందారపు కీర్తి

టంగుటూరు: ఏపీపీయూఎస్‌ఎడబ్ల్యూఏ, ఈ అభ్యాస్‌లో భాగంగా రాష్ట్ర స్థాయిలో బడ్జెట్ పాఠశాలలకు శాట్ ఒలింపియాడ్ పరీక్షలు ఇటీవల నిర్వహించారు. టంగుటూరు చైతన్య హైస్కూలు చెందిన 5వ తరగతి దండా వేణుశ్రీ,, 7వ తరగతి మందారపు కీర్తి విద్యార్థునిలు టాపరుగా నిలిచారు. వీరిని పాఠశాల వ్యవస్థాపకుడు బ్రహ్మానందం, కరస్పాండెంట్ వి. రమణ, హెడ్ మిస్సెస్ వెంకాయమ్మ, డైరెక్టర్ రాజా సింహ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటింటికీ మెరుగైన వైద్య సేవలు


పచ్చవలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నాగరాజు

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కామేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. పచ్చవలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరం ద్వారా 71 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగరు వ్యాధి గ్రస్తులకు, బాలింతలు, చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు.

మాలకొండ ఆదాయం రూ.8,27,303

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.8,27,303 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన ద్వారా రూ.25,760, తలనీలాలు రూ.30,950, ప్రత్యేక దర్శనం రూ.2,10,300, లడ్డుప్రసాదాలు రూ.1,97,185, అన్నదానం రూ.2,52,646, రూమ్‌అద్దెలు రూ.33,670 వచ్చినట్లు పేర్కొన్నారు.

సమష్టిగా ముందుకు సాగుదాం


దేవకి వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి


దద్దాల నారాయణను సన్మానిస్తున్న వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, తదితరులు

- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ
- పలువురు నేతలు, ప్రముఖులతో దద్దాల భేటీ

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం పట్టణంలోని పలువురు నేతలను, ప్రముఖులను కలిశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అందరి సహకారంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తానని చెప్పారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన నారాయణ అందర్ని కలుపుకుంటూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లును, సాయిబాబా దేవస్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యంను, ఆర్యవైశ్య ప్రముఖులు మాదాల సూరిబాబు, సుబ్బారావులను, విశ్రాంత హెచ్ఎం, జేసీఎస్ కన్వీనర్ బసిరెడ్డి పిచ్చిరెడ్డిని, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డిలను, శిగా కృష్ణారావు, పలువురు టీచర్లను, వ్యాపారస్తులను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఇళ్లకు వెళ్లి కలిసి వారి మద్దతును కోరారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణను పలువురు సన్మానించగా, నారాయణ పలువురు ప్రముఖులను సన్మానించారు. తొలుత పట్టణంలో పార్టీ నూతన కార్యాలయం ఏర్పాటుకు నూతన భవనాన్ని పరిశీలన చేశారు. దద్దాల నారాయణ వెంట పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్ తిరుపతిరెడ్డి, కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాల కొండారెడ్డి, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, సిద్దారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, అయితా సుబ్బయ్య, శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ అబ్దుల్ గఫార్


ఫైనల్‌కు చేరుకున్న టంగుటూరు జట్టు

కనిగిరి రూరల్: గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను శనివారం చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ క్రీడా అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక నగదు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఖోఖో సంఘ జిల్లా కార్యదర్శి బి.కాశీ విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు జి.అబ్రహం లింకన్, పసుపులేటి అరుణోధర్, పులి శ్రీనివాసులరెడ్డి, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఎంఈఓ జి.సంజీవి, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పురుషులు, మహిళల విభాగంలో జరిగిన క్రీడా పోటీల్లో అత్యంత రసవత్తరంగా సాగాయి.

ఆడుదాం ఆంధ్రా పోటీల విజేతలు

కందుకూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్ల వివరాలను మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ శనివారం ప్రకటించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన నియోజకవర్గ పోటీల్లో అన్ని మండలాలకు చెందిన జట్లు పాల్గొన్నాయని వివరించారు. ఐదు క్రీడా విభాగాలకు సంబంధించిన విజేత జట్లను ఆయన ప్రకటించారు. పురుషుల వాలీబాల్ విభాగంలో ఉలవపాడు జట్టు మొదటి స్థానం సాధించగా, కందుకూరు, గుడ్లూరు జట్లు వరుసగా రెండు, మూడో స్థానాల్లో నిలిచాయి. అలాగే బ్యాడ్మింటన్ విభాగంలో కందుకూరు జట్టు మొదటిస్థానం, లింగసముద్రం, ఉలవపాడు జట్లు రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. కబడ్డీ విభాగంలో ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు జట్లు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. మహిళల కేటగిరి వాలీబాల్ విభాగంలో కందుకూరు జట్టు మొదటి స్థానం, లింగసముద్రం, వలేటివారిపాలెం జట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. అలాగే బ్యాడ్మింటన్‌లో లింగసముద్రం, కందుకూరు, వలేటివారిపాలెం జట్లు, కబడ్డీ విభాగంలో ఉలవపాడు, కందుకూరు, వలేటివారిపాలెం జట్లు, క్రికెట్ విభాగంలో కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు జట్లు వరుసగా ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఇక ఖోఖో పురుషుల విభాగంలో గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం జట్లు, మహిళల విభాగంలో గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం జట్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని వివరించారు. ఈ సందర్భంగా విజేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహాలు అందించడంతో పాటు, జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు.


వాలీబాల్ పోటీల్లో యువత

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు శనివారం ఉల్లాసంగా జరిగాయి. సింగరాకొండ- టంగుటూరు మండలాలు ఫైనల్‌కు చెరుకున్నాయి. బ్యాంట్‌మెంటెన్ బాలికల విభాగంలో టంగుటూరు మండలం ఫైనల్‌కు చేరుకున్నట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ టి. అశోక్ తెలిపారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, పీడీలు షయ్యద్ జంషీర్ కె. మాల్యాద్రి, రవికిరణ్ పాల్గొన్నారు.


ఖోఖోలో ప్రథమ స్థానం సాధించిన పురుషులు, బాలికల గుడ్లూరు మండలం జట్లు


జోరుగా సాగుతున్న కబడ్డీ పోటీలు


ఉత్సాహంగా ఖోఖో పోటీలు


టంగుటూరులో పౌర సన్మాన సభలో మంత్రి, కొండపి నియోజవర్గ ఇంచార్జి ఆదిమూలపు సురేష్

పౌర సన్మానానికి అర్హుడు సిల్వాన్‌రాజు

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి, కొండపి నియోజవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: పౌర సన్మానానికి కురుగుంట్ల సిల్వాన్‌రాజు నూటికి నూరు శాతం అర్హులని, ఆయన పేద ప్రజలకు చేసిన సేవలే నిదర్శనమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి మంత్రి, కొండపి నియోజవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ కొనియాడారు. టంగుటూరులో ఆదాయ పన్నుశాఖ అధికారి కురుగుంట్ల సిల్వాన్‌రాజు పదోన్నతి పొంది ఆదాయపన్నుశాఖ అసిస్టెంట్ కమిషనర్ అయిన సందర్భంగా పౌర సన్మాన కమిటీ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఆదిమూలపు సురేష్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదాయపన్నుశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా సిల్వాన్‌రాజు పదోన్నతి పొందటం హర్షణీయమన్నారు. ఆదాయ పన్ను శాఖ అధికారిగా కాకుండా ఆశాలత మెమోరియల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద ప్రజలు సేవ చేయటం, వారికి విద్యకు ఆర్థిక సహకారం అందించటం, కరోనా కష్ట కాలంలో టంగుటూరు ప్రజలు, పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు అందించటం, కేరళ రాష్ట్రంలో వరద బాధితులకు ఎంతో సహకారం అందించటం.. ఇలా ఎన్నో సహాయ సహకారాలు అందించిన కురుగుంట్ల సిల్వాన్‌రాజు పౌర సన్మానానికి అర్హులని మంత్రి అన్నారు. అనంతరం కురుగుంట్ల సిల్వాన్‌రాజు, స్నేహలతలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, గొర్రెల పెంపకందారుల జిల్లా నాయకులు బొట్ల రామారావు, పేరం ప్రభాకర్, బసవనం రాజు, గ్రేస్ మినిస్ట్రీస్ అధినేత జోబ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, మల్లవరపు కోటిరెడ్డి, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తుల్లిబిల్లి అశోక్ బాబు, పౌర సన్మాన కమిటీ, పాల్గొన్నారు.


టంగుటూరులో పౌర సన్మాన సభలో మాట్లాడూతున్న మంత్రి, కొండపి నియోజవర్గ ఇంచార్జి ఆదిమూలపు సురేష్

పరుచూరి దశదినకర్మకు మంత్రి సురేష్ హాజరు

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలంలోని నేతివారిపాలెంలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకుడు పరుచూరి శ్రీను భార్య అచ్చమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రీను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జరుగుమల్లి జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు పాల్గొన్నారు.


అచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

పనులు త్వరితగతిన పూర్తి చేయండి

పొమూరు: కమ్యూనిటీ కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా జలజీవన్ మిషన్ నిధులతో త్వరితగతిన ఇంటింటికీ కుళాయి పనులను పూర్తి చేసి నీటి సరఫరా అయ్యేలా చూడాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శనివారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టంపై ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూస్ డీఈ అధికారులు మండలంలోని సర్పంచ్‌లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ కుళాయి పథకాన్ని రెండు భాగాలుగా విభజించి పైప్‌లైన్ ప్రధాన పనులను ఒకరు, స్థానికంగా ట్యాప్‌ల ఏర్పాటు, సప్లయ్ పనులను పొదుపు గ్రూపుల ద్వారా పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పంచాయతీలు, గ్రామాల్లో 11 మంది సభ్యులతో గ్రూపుల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే వేసవి నాటికి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ పనులను చేయాల్సిన విధి విధానాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, రమేష్, సర్పంచ్‌లు దారపనేని కొండబాబు, పిన్నిక రత్తయ్య, గోవర్ధనరాధాకృష్ణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టంపై వివరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

విద్యుత్ టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ

కందుకూరు: డిస్కంలు ప్రతిపాదించిన విద్యుత్ టారిఫ్ ధరలపై ఆదివారం నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ వీరయ్య తెలిపారు. ఈ నెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని, విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక ప్రజల అభిప్రాయాలను అధికారులు తెలుసుకుంటారని తెలిపారు. పట్టణంలోని గణేష్‌నగర్‌లో ఉన్న విద్యుత్‌శాఖ ఈఈ కార్యాలయంలో జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ వినియోగదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ఆయన కోరారు.

చీరలు, దుప్పట్ల పంపిణీ

సింగరాయకొండ: మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ మల్లికార్జున నగర్‌లో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ షేక్ సలీం బాషా తన సొంత నిధులతో అమ్మఒడి, పింఛన్ల లబ్ధిదారులకు చీరలు, దుప్పట్లు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సలీం బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలకు తోడుగా అమ్మ ఒడి పొందుతున్న తల్లులకు చీరలు, పిల్లలకు మామిడి మొక్కలు, అలాగే వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘునీ, పార్టీ నాయకులు శేషయ్య, ఉపాధ్యాయులు రాంబాబు, పి. వెంకటేశ్వర్లు అన్నం వెంకయ్య, చెంచయ్య పాల్గొన్నారు.


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైద్య సేవలు అందించడమే లక్ష్యం

సింగరాయకొండ: ప్రతి పేదవాడికీ ఉచితంగా వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మూలగుంటపాడు-1 గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీకార్డు పరిమితిని 25 లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. ఉత్తమ అవార్డు గ్రహీత డాక్టర్ వంశీధర్‌కు సత్కారం రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ డాక్టరుగా అవార్డు అందుకున్న డాక్టర్ వంశీధర్‌ను సత్కరించారు. డాక్టర్ ధీరేందర్, డాక్టర్ చైతన్యకృష్ణ, డాక్టర్ ఉజ్వల, ఏపీఓ సీహెచ్ సుధాకరరావు, డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


డాక్టర్ వంశీధర్‌ను సత్కరించిన దృశ్యం

చతుకుపాడులో పోలేరమ్మ గ్రామోత్సవం

జరుగుమల్లి: ప్రతిష్టాత్మకమైన కామేపల్లి పోలేరమ్మ భక్తుల కొంగు బంగారం, కోరిన కోర్కెలు తీర్చే పోలేరమ్మ ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా చతుకుపాడు గ్రామంలో శనివారం ఉదయం భక్తులు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి వారుపోసి, కొబ్బరి కాయలు కొట్టి అమ్మ వారిని మెక్కుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈఓ రావెళ్ళ శివశంకరు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, చతుకుపాడు గ్రామ భక్తులు పాల్గొన్నారు.


గ్రామోత్సవంలో చతుకుపాడు భక్తులు

డాక్టర్ బత్తులకు సత్కారం

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా నియమితులైన పాలూరి శ్రీనివాసులరెడ్డితో పాటు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు శనివారం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్ బాషా, శీలం రాము, పీవీ రెడ్డి, చుక్కా కిరణ్‌కుమార్, కె. హనుమంతరావు, చిమట శ్రీను, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.


సింగరాయకొండ: డాక్టర్ బత్తులను సత్కరిస్తున్న పాలూరి శ్రీనివాసులరెడ్డి

అవార్డులు పొందిన అధికారులకు సన్మానం

కనిగిరి రూరల్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికారులతో ప్రశంసాపత్రాలు, అవార్డులు పొందిన పలువురు అధికారులకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు శనివారం సన్మానించారు. ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, తహసీల్దార్ ఎల్ లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావులను మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు సన్మానించారు. అలాగే దళిత, ప్రజా సంఘాల నాయకులు అధికారులను సన్మానించారు.


ఆర్డీఓను సన్మానిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు

రుణాలు సకాలంలో చెల్లించాలి

గుడ్లూరు: పొదుపు సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలను ప్రతి నెలా సకాలంలో, సక్రమంగా చెల్లించాలని ఎంపీఎం అశోక్ అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో వీఓఏలకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలు తీసుకున్న రుణాలతో తమ జీవనోపాధులను పెంచుకోవడానికి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకునేలా వీఓఏలు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెల గ్రామ సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేలా చూడాలన్నారు. ఈ నెల 31న జరగనున్న వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత కార్యక్రమంలో మహిళలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మరియమ్మ, కార్యదర్శి మస్తానమ్మ, కోశాధికారి రేవతి పాల్గొన్నారు.



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com